ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి




## ఆరంతస్తులకు అనుమతి ఏదీ?




వివరాలు మెయిన్‌లో...

# కార్యాలయాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ



### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** సోమవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు పి.గౌతమి, ఖీమ్యా నాయక్ లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడారు. లోక్ సభ ఎన్నికల విజయవంతంగా నిర్వహించ డంలో అధికారులు. సఫలీకృతులయ్యారని కలెక్టర్ అభినందించారు. పరిపాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత అందించాలని, పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కి వచ్చి మనకు దరఖాస్తు ఇచ్చిన ప్రతి దరఖాస్తుదారుడికి జవాబుదారితనంతో పని చేయాలని, సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని, అధికారులు నాణ్యతతో కూడిన పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. మనకు ప్రజావాణి కార్యక్రమంలో అధికంగా రెవెన్యూ భూ లవాదేవీల సంబంధిత దరఖాస్తులు , పెన్షన్ల మంజూరు దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. మన జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించి 54 దరఖాస్తులు, ఉపాధి కల్పనకు సంబంధించి 11 దరఖాస్తులు మొదలగు వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 121 ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని వీటిని వీలైనంత త్వరగా పరిష్కారం చేయాలని కలెక్టర్ సూచించారు. వర్షాకాలం రానున్న నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలలో పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అదనపు కలెక్టర్లు పి. గౌతమి, కిమ్యా నాయక్, అర్ డిఓలు రమేష్, రాజేశ్వర్, జిల్లా మండల స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కాగజ్ నగర్ రాజస్వ మండలాధికారి కాశబోయిన సురేష్ తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే దిశగా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని తెలిపారు. రెబ్బెన మండలంలోని రాజారాం గ్రామానికి చెందిన గజ్జెల్లి సత్యమ్మ తన పేరిట గల మూడు ఎకరాల భూమికి పట్టాదారు పాసు పుస్తకం జారీ కొరకు దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలంలోని నజ్రుల్ నగర్‌కు చెందిన మధు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో ఉపాధి కోసమై దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండలం భూషిమెట్ట గ్రామానికి చెందిన బొల్లక్ దుర్పతబాయి తన పేరిట అటవీ హక్కు పత్రాలున్నా రైతు బంధు రావడం లేదని రైతు బంధు మంజూరీ కొరకు దరఖాస్తు అందజేశారు. కౌటాల మండలం గుండాయిపేట గ్రామానికి చెందిన ఎల్మూలే దశరథ్ తనపేరిట ఎనిమిది ఎకరాల పట్టా ఉన్నా మోకాపై 3 ఎకరాల భూమి మాత్రమే సాగుచేస్తున్నానని మిగతాభూమిని కొలతలు చేసి ఇప్పించుట కొరకు దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ (యు) మండలం కోహినూర్కి చెందిన ఆత్రం శకుంతల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో వంటమనిషికి బదులు స్వీపర్గా పని కల్పించమని దరఖాస్తు అందజేశారు. బెజ్జూరు మండలానికి చెందిన తులసీరామ్ తనకు అటవీశాఖ నుండి ఆరు సంవత్సరాల బీడి ఆకుల కమిషన్ ఇప్పించుట గురించి దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండలం ఆశపల్లి గ్రామానికి చెందిన రాథోడ్ గుణవంత్ రావు 2012 డిఎస్‌సిలో ఎంపికైనందున తనకు హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఏజెన్సీ ఏరియా సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి ఉద్యోగం ఇప్పించుట గురించి దరఖాస్తు అందజేశారు. బెజ్జూరు మండలంలోని పాపన్ పేటకు చెందిన భుజాడి లక్ష్మి తను సాగు చేస్తున్న భూమిని తన పేరిట పట్టా పాస్ పుస్తకం ఇప్పించుట గురించి దరఖాస్తు అందజేశారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం తగదు




**ప్రజాపక్షం / నస్పూర్ :** భావితరాల భవిష్యత్తు నిర్ణయించే విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే సహించేది లేదని, నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అఖిల భారత యువజన సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు ముత్తునూరి మహేష్, అచ్చ హరీష్ డిమాండ్ చేశారు. సోమవారం తీగల్పహాడ్ ఏరియా కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలోవారు మాట్లాడుతూ నీట్ పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలన్నారు. మే 4న పరీక్ష జరిగిందని, 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారని తెలిపారు. ఫలితాలపైవిద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఏరియా నాయకులు మొగిలి లక్ష్మ ణ్, గరిగే విజయ్, కనుకుంట్ల కిన్ను, ఎం. సాయికుమార్ పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం 10:00 గంటల నుండి 03:00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ పి మాట్లాడారు.బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 15 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు, ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత పరిష్కరించేలా చూస్తామని ఎస్పి తెలిపారు.

## అనారోగ్యంతో బిఆర్ఎస్ నేత మృతి

**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు బింగి శ్రీనివాస్ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సోమవారం బింగి శ్రీనివాస్ మృతదేహానికి నివాళి అర్పించారు. పుట్టెడు దుఃఖంతో ఉన్న వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. వారి వెంట జెడ్పిటిసి మనోహర్ రెడ్డి, వైస్ ఎంపిపి సురేందర్, మండల పార్టీ అధ్యక్షులు గుర్రాల రాజేందర్ రెడ్డి, నాయకులు తేలు రాజు, పంపార్తి మహేష్, బండారి వెంకటేష్, బాదినేని వెంకటేష్ తదితరులు ఉన్నారు.

### విద్యుత్ షాక్‌తో గేదెలు..

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులకు చెందిన గేదేలు మేతకై వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృత్యువాత పడ్డాయి. ముత్యంపేటకు చెందిన తేలు పెద్దిరాజు, తేలు శ్రీనివాస్‌లకు చెందిన రెండు గేదేలు షుగర్ ఫ్యాక్టరీ సమీపంలోని పంట పొలాల్లో మేత మేస్తుండగా విద్యుత్ షాక్‌తో మృత్యువాత పడ్డట్లు సమాచారం. కాగా రెండు గేదేల విలువ లక్షకు పైగా ఉంటుందని, గేదేల మృతితో ఆర్థికంగా నష్టపోయామని బాధితులు వాపోతున్నారు.

## ఫిజియోథెరఫి క్లినిక్ సెంటర్ ప్రారంభం

**ప్రజాపక్షం / ధర్మపురి :** ధర్మపురి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఆర్ ఫిజియోథెరిఫి క్లినిక్ సెంటర్‌ను సోమవారం ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. అదే విధంగా పట్టణంలో జగతి ప్లే స్కూల్‌ను సందర్శించి అదనంగా ఏర్పాటు చేసిన తరగతి గదులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవాలు

**ప్రజాపక్షం / మెట్ పల్లి :** ప్రసిద్ధి చెందిన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవాల సందర్భంగా, సోమవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అమ్మవారి తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు తీపిరెడ్డి అంజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, బిజెపి కౌన్సిలర్ చెట్లపల్లి మీనా సుఖేందర్ గౌడ్, గీత కార్మిక విభాగం కన్వీనర్ చర్లపల్లి ఆనంద్ గౌడ్, మెట్ పల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మ ణ్, పూదరి శ్యాంసుందర్ గౌడ్, పార్టీ కార్యక్తలు పాల్గొన్నారు.

## ఐఎల్‌పిఏ జిల్లా జాయింట్ సెక్రటరీగా జాజాల రమేష్

**ప్రజాపక్షం / ధర్మపురి :** ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా జాయింట్ సెక్రటరీగా ధర్మపురి కోర్టు బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాది జాజాల రమేష్‌ను నియమించినట్లు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ దయ్యి రాజరాం, రాష్ట్ర మెంబర్ చలిమెల సుమలతలు తెలిపారు. కోరుట్ల పట్టణంలో జరిగిన సమావేశంలో నూతనంగా జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ న్యాయవాదుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# కాలుష్యానికి చిరునామాలు ఇటుక బట్టీలు..?



### నిబంధనలు బేఖాతరు...
### బొందల గడ్డలుగా మారుతున్న వ్యవసాయ భూములు
### అక్రమంగా డంపింగ్ చేస్తున్న చెరువు మట్టి...!
### అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

**ప్రజాపక్షం / జగిత్యాల జిల్లా ప్రతినిధి :** ప్రభుత్వ అనుమతులు అవసరం లేకుండానే కొందరు అక్రమార్కులు సాగు భూముల్లో యథేచ్ఛగా ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. అన్నదాతల అమాయకత్వం, ఆర్థిక ఇబ్బందులను ఆసరగా చేసుకుని విలువైన సాగు భూములలో ఇటుక బట్టీలను నిర్వహిస్తున్నారు. ఇటుక బట్టీలపై ఉన్నతాధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఇటుక బట్టీలపై ఉన్నతాధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఇటుక బట్టీల దందా జోరుగా సాగుతుంది. అక్రమంగా చెరువు మట్టి డంపింగ్ చేస్తున్నారు. నిర్ణీత ధర అంటూ ఏమి లేక పోవడంతో అడ్డగోలుగా అమ్మేస్తున్నారు. కొందరైతే లైట్‌వేయిట్ ఇటుక పేరుతో ఒక్కో ఇటుకను రూ.లు 12 నుండి రూ.లు 15 వరకు విక్రయిస్తున్నారని చర్చించుకుంటున్నారు. మధ్య తరగతి సామాన్యప్రజలు ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు జంకుతున్నారు. పెట్టుబడికి మూడింతల లాభాలు గడిస్తూన్నా వ్యాపారులు ఎలాంటి పన్నులు చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. మండల కేంద్రంతో పాటు ఆయా చుట్టు పక్కల ప్రాంతాల్లో గృహ నిర్మాణ పనులు ఊపందుకోవడంతో ఇటుక బట్టీల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. బట్టీల ఏర్పాటుపై ఎలాంటి నియంత్రణ లేక పోవడంతో ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ప్రధానంగా గ్రామాల్లోనూ ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తున్న అధికారులు మాములుగానే తీసుకుంటున్నారని, మండల వ్యాప్తంగా ఇటుక బట్టీలను ఏర్పాటు చేసి దందా కొనసాగిస్తున్నారు. బట్టీలు కాల్చితే వెదజల్లే కాలుష్యం, బూడిద ధూళీ దుమ్ముతో బట్టీల సమీపంలో ఉన్న పంట దిగుబడులపై ప్రభావం పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారికి ఆనుకుని ఉన్న బట్టీలు వెదజల్లే పొగతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమీపంలో నివాసం ఉంటున్న స్థానికులు పొగతో అనారోగ్యం బారిన పడుతున్నారు. నిబంధనల ప్రకారం ఇటుక బట్టీలను ఏర్పాటు చేసేందుకు రెవెన్యూ మైనింగ్ అధికారుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసే బట్టీలకు పంచాయతీ కార్యాలయం అనుమతి కూడా తప్పనిసరిగా ఉండాలి. కాలుష్య నియంత్రణ అధికారి అనుమతులు కూడా తీసుకోవాలి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడి, ఇటుక బట్టీల నుండి వెలువడే కాలుష్యం నుండి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యతోనే మహిళా సాధికారత

**ప్రజాపక్షం / జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లా మహిళా సాధికారత బృందం వారు జగిత్యాల అర్బన్ మండలంలోని అంబారీపేట గ్రామంలో ఉన్న మహిళలకు బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత టీం సభ్యులు మాట్లాడుతూ ప్రతి బాలికను చదివించాలని విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమని పేర్కొన్నారు. నేటి మహిళ అబల కాదు సబల అని నిరూపించుకోవాలని, పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. మహిళల పట్ల జరుగుతున్న హింసలకు వాటి నిరోధానికి మహిళలు శారీరకంగా, మానసికంగా ధృడంగా తయారు అవ్వడానికి కృషి చేయాలన్నారు. ముస్లిం మైనార్టీ లోని మహిళలకు ఉన్నత విద్య వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో విఓఏ శేఖర్, సిసి విద్యాసాగర్, కళావతి, మహిళా సాధికారత కేంద్రం టీం గౌతమి(జెండర్ స్పెషలిస్ట్), హేమశ్రీ( స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ), ఎస్‌హెచ్‌జి మహిళలు ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం / గొల్లపల్లి :** గొల్లపల్లి మండల కేంద్రంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో 2009 11లో సిఈసి విభాగంలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల రోజుల్లోని అనుభవాలు గుర్తు చేసుకున్నారు. తమకు విద్యనందించిన అధ్యాపకులను సన్మానించారు. పలు రంగాల్లో స్థిరపడిన తోటి విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్ బాబు, అధ్యాపకులు నారాయణ, శ్రీధర్, గణపతి, వెంకట్, కొమురయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



## గోల్ హనుమాన్ మున్నూరుకాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గంగారెడ్డి నియామకం

**ప్రజాపక్షం / మెట్ పల్లి :** పట్టణంలోని గోల్ హనుమాన్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బూరుగు గంగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు సంగు సంజీవ్ పటేల్, అనిల్ కుమార్ లు తెలిపారు, పట్టణంలో సోమవారం జరిగిన గోల్ హనుమాన్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం సమావేశంలో సభ్యులందరీ అభిప్రాయాలను సేకరించిన తర్వాత ఎన్నికలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సభ్యులు తమ హర్షం వ్యక్తం తెలియజేశారు.

## ఎస్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గం ఏకగ్రీవం

* జిల్లా అధ్యక్షురాలిగా బాలే పద్మ
* గౌరవ అధ్యక్షులుగా వెన్న మహేష్

**ప్రజాపక్షం / జగిత్యాల జిల్లా ప్రతినిధి :** జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నికైందని జాతీయ ఆరోగ్య మిషన్ కంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం. నరసింహ తెలిపారు. జగిత్యాల సోమవారం జరిగిన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడి సమక్షంలో అందరి ఆమోదంతో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని వివరాలను నరసింహ వెల్లడించారు. జిల్లా అధ్యక్షురాలిగా బాలే పద్మ, గౌరవ అధ్యక్షురాలుగా వెన్న మహేష్, చీఫ్ అడ్వయిజర్ సుతారి రాములు, ప్రధాన కార్యదర్శిగా సింగం మాధూరి ఎన్నికైయ్యారని వివరించారు.

## ఊరూరా 'కవ్వంపల్లి' జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః**

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కరీంనగర్ డిసిసి అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ పుట్టినరోజు సంధర్భంగా కాంగ్రెస్ శ్రేణులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఇందిరాచౌక్‌లో జిల్లా కాంగ్రెస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ హాజరై నాయకులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం రేకుర్తి అంబేద్కర్ చౌరస్తా వద్ద 18వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సిటీ కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలబద్రి శంకర్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు. కరీంనగర్ రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షాహిద్ ఆద్వర్యంలో హౌసింగ్ బోర్డు కాలనీ లోని వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ మైనార్టీస్ అధ్యక్షుడు ఎండి తాజుద్దీన్, కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ తదితరులు హాజరయ్యారు.

**ప్రజాపక్షం/ఇల్లందకుంటః** జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సంధర్భంగా ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంగిలే రామారావు ఆద్వర్యంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానంలో అర్చన పూజలు చేశారు.



**ప్రజాపక్షం/చిగురుమామిడిః** కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి జన్మదినం సంధర్భంగా చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు శేషం నవీన్ కుమార్ చార్యులు వేదమంత్రోచ్చారణల మద్య మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాపక్షం /రామగిరి : సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రామగుండం ఆర్ జి త్రీ ఏరియాలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడారు. ఆయన వెంట సెంటర్ నరి కాలనీ టౌన్ అధ్యక్షులు తీగల శ్రీధర్, శ్రీకాంత్, రాము, సురేష్, సంతు, కోటి తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు ఆహ్వానం

ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ : కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పట్టణ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు ప్రత్యేక అధికారి ఎం. ధర్మయ్య సోమవారం తెలిపారు. వివరాలకు 949430 6758 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

## లోయలో పడ్డ లారీ

ప్రజాపక్షం/ కెరిమేరి : కొమురం భీం జిల్లా కెరిమేరి మండలంలోని ఘాట్ రోడ్డు వద్ద సోమవారం ఉదయం ప్రమాదవశాత్తు లారీ లోయలో పడిపోయింది. స్థానికులు తెలిపిన ప్రకారం ఆదిలాబాద్ నుంచి ఆసిఫాబాద్ వైపు వస్తున్న లారీ ఘాట్ రోడ్డుపై అదుపుతప్పి లోయలోకి జారి పడింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఏలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

ప్రజాపక్షం/తిర్యాని : జీవితంపై విరక్తితో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం రాత్రి తిర్యాని మండలంలో చోటు చేసుకుంది. తిర్యాని ఎస్ఐ చుంచు రమేష్ తెలిపిన వివరాల ప్రకారం తిర్యాని గ్రామానికి చెందిన కున చిన్న పోశయ్య (58) అనే వ్యక్తి బ్రతుకుదెరువు కోసం 20ఏళ్ల క్రితం మంచిర్యాల జిల్లాలోని ఊరు మందమర్రికి వెళ్లి భార్య బిడ్డలతో కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. కాగా పోశయ్యకు పక్షవాతం రాగా కుటుంబ సభ్యులు పోశయ్యకు మెరుగైన వైద్యాన్ని చేయించినప్పటికి ఆయనకు కుడి వైపు నొప్పి రావడంతో మద్యానికి బానిసై పక్షవాతానికి సంబంధించిన మందులు వాడడం లేదన్నారు. ఈ క్రమంలో ఆదివారం తిర్యానిలోని తన సోదరుల ఇంటికి వచ్చిన పోశయ్య సాయంత్రం బహిర్భూమికి అని ఇంట్లో చెప్పి వెళ్ళి ఎన్‌టిఆర్ సాగర్ కుడి కాల్వ వద్ద ఉన్న టేకు చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందాడన్నారు. మృతుని భార్య విజయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రమేష్ తెలిపారు.

## 'పొన్నం'పై ఆరోపణలు మానుకోవాలి

ప్రజాపక్షం/చిగురుమామిడి: బడుగు బలహీనవర్గాలకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌పై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అసత్యపు ఆరోపణలు మానుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి తిరుపతి గౌడ్ అన్నారు. ఆయన వెంట జిల్లా నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, ముదిమాణిక్యం గ్రామశాఖ అధ్యక్షుడు ముంజ వెంకన్న, మండల గౌడ సంఘం నాయకులు తాళ్లపల్లి భాస్కర్ గౌడ్, ఇల్లందుల రాములు గౌడ్, పచ్చిమట్ల లింగమూర్తి తదితరులున్నారు.

# రచ్చపల్లిలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ షురూ..



ప్రజాపక్షం/మంథని: సింగరేణి ఓసీపీల విస్తరణలో భూములు,ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ప్రభుత్వం కేటాయించిన భూములకు ఎట్టకేలకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మొదలైంది. గత నాలుగేండ్ల క్రితం మంథని మండలం బిట్టుపల్లి శివారులోని ప్రభుత్వ భూమిలో సింగరేణి భూ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ కాలనీ ఏర్పాటు చేశారు. అయితే ఈ భూములకు క్రయ విక్రయాలు చేసుకునే అవకాశాలు లేవు. అంతేకాకుండా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాలు కూడాలేవు. ఈ క్రమంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవ తీసుకుని రచ్చపల్లి భూములకు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు గ్రీన్ సిగ్నిల్ ఇప్పించారు. సోమవారం మంథని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో మొట్టమొదట రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించారు. అనేక ఏండ్లుగా తమ ప్లాట్స్‌కు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించలేదని, మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవ తీసుకుని తమ సమస్యకు పరిష్కారం చూపారని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుకు రచ్చపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు, మండలపార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాంపెల్లి నాగరాజు, మాజీ వార్డు సభ్యుడు సల్పాల మల్లేష్, నాయకులు కనవేన రమేష్, పోగుల మహేందర్, కనవేన మల్లేష్, శనిగరం తిరుపతి పాల్గొన్నారు.

# సమన్వయంతో ముందుకు సాగుదాం

**జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్**

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : జిల్లాలోని వివిధ రహదారులు, టవర్ల నిర్మాణం కోసం కావలసిన అటవీ అనుమతుల కోసం అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగుదామని జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ అన్నారు. సోమవారం జిల్లాలోని వివిధ శాఖల ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 24 రహదారులతో పాటు వివిధ టవర్ల నిర్మాణాలపై ఆసిఫాబాద్ ఎంఎల్ఏ కోవలక్ష్మి తో కలిసి వివిధ శాఖల అధికారులతో తన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం ఎంఎల్ఏ కోవలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కాకుండా అనుమతులు త్వరితగతిన వచ్చేలా చూడాలన్నారు. జిల్లాలో ఎక్కువగా అటవీ ప్రాంతంతో ముడిపడి ఉన్న రహదారులు ఉన్నాయని, వాటి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ రేంజ్ అధికారి అప్పలకొండ, రహదారులు భవనాలు శాఖ ఇఇ పెద్దన్న, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో బడిబాట

ప్రజాపక్షం/కాగజ్ నగర్ రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి గ్రామపంచాయతీలో తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాల ఉండేలా చర్యలు తీసుకొని పేద, మధ్య తరగతి తల్లిదండ్రులపై ఆర్థికభారం పడకుండా చూసేందుకు ఈ కార్యక్రమం చేపట్టాలని సూచించింది. దీంతో పిల్లల కోసం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు 'బడిబాట' పట్టారు. ఇందులో భాగంగా సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్ ఆశ్రమ ఉన్నత పాఠశాల కాగజ్ నగర్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, ఎటిడిఒ కుమర్ హుస్సేన్, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సనత్ కుమార్, ఉపాధ్యాయులు సయ్యద్ సుజాయత్ అలీ, ప్రసాద్, ఎల్. మల్లేష్, కె. రాజమున్, ఎన్, లక్ష్మణ్, ఎం. ధర్మయ్య, పి. నాందేవ్, డి.లక్ష్మణ్, జె. బాబు సింగ్, కె. సంతోష్, కె. హరి ప్రసాద్, ఎం. సుమలత, హెచ్ డబ్ల్యూఒ శ్రీనివాసులు పాల్గొన్నారు.

### ముత్యాలమ్మ వాడలో బడిబాట

ప్రజాపక్షం/మంథని: పెద్దపల్లిజిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలోని ముత్యాలమ్మ వాడలో అంగన్‌వాడీ కేంద్ర నిర్వాహకులు బడిబాట నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమంలో భాగంగా వాడలో ర్యాలీనిర్వహించారు. మూడు నుంచి ఐదు సంవత్సరాల్లోపు పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించవద్దని అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ స్వప్న, అంగన్‌వాడీ టీచర్ కనకలక్ష్మి, ఏఎన్ఎం శ్వేత, ఆశావర్కర్ రాధా మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో సింగరేణి

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :సింగరేణి సంస్థ రక్షణతో కూడిన ఉత్పత్తితో పాటు, పర్యావరణ పరిరక్షణలో ఎల్లప్పుడూ ముందుంటుందని ఇంచార్జ్ జనరల్ మేనేజర్ వి. పురుషోత్తం రెడ్డి అన్నారు. సోమవారం ఎస్ఆర్‌పి 1 గనిలో శ్రీరాంపూర్ గ్రూప్ ఆఫ్ మైన్స్ ఏజెంట్ గోపాల్ సింగ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి పురుషోత్తం రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె. బాజీ సైదా, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, ఎన్విరాన్మెంటల్ అధికారి హనుమాన్ గౌడ్, గని అధికారులు విజయ్ కుమార్, సేఫ్టీ అధికారి చంద్రమ్ముర్ము, ఇంజనీర్లు శంకరయ్య, రాజేందర్, అండర్ మేనేజర్లు నరేష్, మోహన్ రెడ్డి, ఫిట్ సెక్రెటరీ దాడి రాజయ్య పాల్గొన్నారు.

# ఐఎస్ఓ సర్టిఫికెట్లు అందజేత

**అడిషినల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్**

ప్రజాపక్షం/కొత్తపల్లి: లయన్స్‌క్లబ్ ఆఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్యశాలకు పలు ఐఎస్ఓ సర్టిఫికెట్లను అడిషినల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ అందజేశారు. కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామంలో ఆసుపత్రిని సోమవారం అడిషినల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ సందర్శించారు. క్వాలిటీ, ఎన్విరాన్‌మెంట్, ఎమర్జెన్సీ సర్టిఫికెట్లు చైర్మన్ కొండ వేణుమూర్తికి బహుకరించారు. ఆసుపత్రిలోని పలు విభాగాలను పరిశీలించి ఆధునిక పరికరాలను వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందజేస్తున్న అరుదైన చికిత్సలు రెటినా, గ్లకోమా, మెల్లకన్ను సేవలను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు చేసి ఉచితంగా కంటి అద్దాలు ఇస్తున్నందుకు ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. ఆసుపత్రిలోని పరిసరాల పరిశుభ్రతను చూసి అభినందించారు. కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ కొండా వేణుమూర్తి, కోల అన్నారెడ్డి, శివకాంత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్ట మధు పరామర్శ

ప్రజాపక్షం/రామగిరి : రామగిరి కమాన్పూర్ మండలాల్లో జడ్పీ చైర్మన్ పుట్ట మధు సోమవారం పర్యటించి బాధితులను పరామర్శించారు.రామగిరి మండలం సింగిరెడ్డి పల్లె బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏలువక సతీష్ తండ్రి రాజయ్య మరణించగా పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన మృతి పట్ల ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే కమాన్ పూర్ మండల కేంద్రంలోని కిష్టంపల్లెకు చెందిన కోసన అనిల్ కు ఇటీవలే చేతి విరిగి బాధపడుతుండగా సోమవారం పెద్దపెల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ పరామర్శించారు. అనంతరం జూలపల్లి మాజీ ఉపసర్పంచ్ పోల్దాసరి సాయికుమార్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా చిరుతల రామాయణం పట్టాభిషేక మహోత్సవం

ప్రజాపక్షం /సుల్తానాబాద్ : సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలో సోమవారం జరిగిన చిరుతల రామాయణం పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర యువ నాయకులు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్ పాల్గొన్నారు, ప్రజలందరూ సీతారాముల ఆశీస్సులతో సుఖ సంతోషాతో ఉండాలని వేడుకోవడం జరిగిందన్నారు, బిజెపి నాయకులు వేముల రమేష్, గోస్కుల రంజిత్, అరుణ్, పోచంపల్లి మనోజ్ కుమార్, సాంబ రమేష్, వేముల ప్రవీణ్ కుమార్, పోచంపల్లి ప్రశాంత్, ఇరుముల పవన్, వేముల వంశీ కృష్ణ, రాజ్ కుమార్, శ్రీకాంత్ అధిక సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## చట్టాలను గౌరవిద్దాం.. ఆవులను రక్షిద్దాం..

ప్రజాపక్షం /సుల్తానాబాద్ : ఈనెల 17 న జరగబోయే బక్రీద్ పండగ సందర్భంగా ముస్లిం ప్రజలు కొన్ని జంతువులని ఖుర్బానీ (బలి ) ఇస్తారు కావున ఖుర్బానీ ఇచ్చే జంతువుల్లో ఆవులను వధించకూడదని దేశ వ్యాప్తంగా ముస్లిం మత పెద్దలు చట్టాలను గౌరవిస్తూ హిందూ ధర్మం ప్రజల నమోభావాలు దెబ్బతినకూడదనే ఉద్దేశ్యంతో ఆవులని వధించవద్దన్నారు. అనంతరం సుల్తానాబాద్ ముస్లిం యువ నాయకులు సోమవారం స్థానిక సిఐ సుబ్బారెడ్డి , ఎస్సై శ్రావణ్ కుమార్ ల కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ముస్లిం నాయకులు మహ్మద్ రఫీక్, మహ్మద్ అక్బర్, మహ్మద్ సాదిక్, మహ్మద్ మొయిజ్, ఉన్నారు.

## మోడీని విమర్శించడం సరికాదు

ప్రజాపక్షం /సుల్తానాబాద్ : భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీపై పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు విమర్శలు చేయడం సరైంది కాదని బిజెపి సుల్తానాబాద్ మండల శాఖ అధ్యక్షులు వేల్పుల రాజన్న పటేల్ అన్నారు, సోమవారం సుల్తానాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నీ భారత దేశ ప్రజలు వరుసగా మూడోసారి ప్రధానమంత్రిని చేశారని, దీన్ని చూసి కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో బిజెపి నాయకులు అన్నమనేని రఘుపతిరావు, నూనెటి మహేష్ పటేల్ పాల్గొన్నారు.

## బండి సంజయ్‌కి కేంద్ర మంత్రి పదవి దక్కడం హర్షణీయం

ప్రజాపక్షం/కరీంనగర్: బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్‌కు కేంద్ర మంత్రివర్గంలో చోటు లభించడం హర్షణీయమని బిసి సంఘాల నాయకులు పేర్కొన్నారు. బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో కేంద్ర మంత్రి పదవి లభించడం పట్ల బిసి సంఘం నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు.

## బిజెపి నాయకుల సంబరాలు

ప్రజాపక్షం/శంకరపట్నం: కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్‌కు కేంద్ర మంత్రి వర్గంలో చోటు లభించడంపై శంకరపట్నం మండల కేంద్రంలో సోమవారం బిజెపి నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు జరిపారు. బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురన్న, నాయకులు దాసారపు నరేందర్, రాజిరెడ్డి ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్‌లకు పట్టాలు ఇవ్వాలి..



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నిర్మల్ పట్టణానికి చెందిన డబుల్ బెడ్ రూమ్ నివాసితులకు పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ కు సోమవారం వినతిపత్రం ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ జిల్లా కార్యదర్శి మహమూద్,మాట్లాడుతూ సంవత్సరము నుండి డబుల్ బెడ్ రూమ్‌లో నివసించుచున్నాము మాకు నీటి వసతులు ఉన్నాయి కానీ ఒక నాలుగు ఐదు చేతి పంపులు అవసరం ఉన్నది కరెంటు తీగలు కిందికి ఊగులాడుతున్నాయి.అది గాలి దుమారానికి ఒకటి ఒకటి టచ్ అవ్వుతు ఫీజులు ఎగిరిపోతున్నాయి.డ్రైనేజ్ సిస్టం పైపులు అన్నియు పగిలి పోయినాయి,మున్సిపల్ కమిషనర్ కి చెప్పిన మూడు నాలుగు నెలలకు ఒకసారి చెత్తను తీసివేయడం జరుగుతుంది.కానీ నివాసితులు మేము జూన్ నెలలో వర్షాలు పడుతాయి మాకు డెంగ్యూ జ్వరాలు,దోమకాట్లు,మలేరియా జ్వరాలు వస్తాయని భాధపడుతున్నారు.అందుకొరకే కలెక్టర్ కి విన్నవించేది.ఏమిటంటే మున్సిపల్ కార్యాలయంలో డిఇ,కరెంటు డిఈ వెంటనే స్పందించి ఇవన్నీ సమస్యల మీద పరిష్కరించాలి.డబుల్ బెడ్ రూమ్‌లో నివసించే వారందరికి పట్టాలు ఇవ్వాలని మేము కోరుతున్నాము లేనియెడల కలెక్టర్ ఆఫీస్ ముందు టెంట్ వేసుకొని కూర్చుంటామని హెచ్చరిస్తున్నారు.కార్యక్రమంలో నాయకులు,కె.సంజీవ్,అబ్దుల్ వహీద్,లాల్ అహ్మద్,రాష్ట్ర మహిళ,అధ్యక్షురాలు అరుణ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల ఫీజులపై ప్రత్యేక కమిటీ వెయ్యాలి



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల వ్యవహారం పై జిల్లా కలెక్టర్ ఒక ప్రత్యేక కమిటీ వేయాలని బీసీ సంక్షేమ సంఘము అధ్యక్షులు ఎంబడి.చంద్రశేఖర్ అన్నారు.సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో యూనిఫామ్,షూ అమ్మకాలు చేయవద్దని హైదరాబాద్,మేడ్చల్ జిల్లా విద్యశాఖ అధికారులు ఇచ్చినట్లుగా నిర్మల్ జిల్లా విద్యశాఖ అధికారులు ప్రొసిడింగ్ ఇవ్వాలని ఆయన అన్నారు.లేకుంటే సామాన్య మధ్యతరగతి కుటుంబాల వాళ్లకు చాలా ఇబ్బంది జరుగుతుందని ఆయన అన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు ప్రశంస పత్రాలు..



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పూరి జగన్నాథ్‌లో జగన్నాథ రథయాత్రను పురస్కరించుకొని భారత్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కూచాపూడి నృత్య ప్రదర్శనలో నిర్మల్‌కు చెందిన సరిత, సుహాని, వృషిక, ఆరాధ్య, అనన్య, విస్మయి, వేదాన్షి, నిహిర, సహానా, శాన్వి తన్మయ్, వైష్ణవి స్వప్న, ప్రతిభ కనబరిచారు. నిర్వాహకులు లలితారావు ప్రశంసా పత్రం జ్ఞాపకం అందజేశాం. వీరిని నృత్య మాల అకాడమీ శిక్షకురాలు ఏలేటి అంజలి రెడ్డి అభినందించారు.

## అలరించిన నిర్మల్ అమ్మాయిలు

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పూరి జగన్నాథ్ లో ప్రతి ఏటా జులైలో నిర్వహించే జగన్నాథ్ రథయాత్రను పురస్కరించుకొని గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత "భారత్ ఆర్ట్స్" అకాడమీ ఆధ్వర్యంలో "నవ్య వినయ్" గురు పర్యవేక్షణలో నిర్మల్ కు చెందిన చిన్నారి బాలికలు కూచిపూడి నృత్య అభినయాన్ని ఒరిస్సా రాష్ట్రంలోనో పూరి పట్టణం లోని రుమాని కాన్ఫరెన్స్ హాల్ నందు అద్భుతంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా నాట్య ప్రతిభను ప్రదర్శించిన అమ్మాయిలందరికీ ప్రత్యేక ప్రశంసా పత్రం,జ్ఞాపిక షీల్డ్ ను నిర్వాహకురాలు లలితారావ్ అందజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న అమ్మాయిలను పలువురు అభినందించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



ప్రజాపక్షం/లోకేశ్వరం : పూర్వ విద్యార్థుల అపూర్వ కలయికను నిర్వహించి పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.లోకేశ్వరం మండల కనకాపూర్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల కనకాపూర్,అబ్దుల్లాపూర్ 2006/07 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం జరుపుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజులలో గత స్మృతులను నెమరు వేసుకున్నారు. అనంతరం తమ గురువులైన ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులకు శాలువాలు కప్పి సన్మానించి ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బైంసాలో బిజెపి సంబరాలు



ప్రజాపక్షం/బైంసా : బైంసా పట్టణంలో భారతీయ జనతా పార్టీ విజయం నరేంద్ర మోడీ ప్రధానిగా మూడవసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా బైంసాలో బిజెపి పట్టణ అధ్యక్షులు మల్లేష్,ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాజీరావు,కౌన్సిలర్ రావుల పోశెట్టి,కౌన్సిలర్ సాహెబ్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ పటేల్,కౌన్సిలర్ గౌతమ్ పింగ్లె,బిజెపి సీనియర్ నాయకులు వేణు నిజాం,శ్రీకాంత్,నందు భయ్యా,చిన్నన్న బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## నీట్ ర్యాంకర్‌కు సన్మానం



ప్రజాపక్షం/సర్సాపూర్ జి : మండల కేంద్రానికి చెందిన మద్దెర్ల అక్షయ అనే విద్యార్థి ఇటీవల నీట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు సోమవారం పద్మశాలి భవనంలో సంఘ సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్లోబల్ హెల్త్ ఈక్విటీ రీజినల్ మేనేజర్ చాట్ల చక్రపాణి 25000/ ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ మరింత ఉన్న తశిఖరాలను ఆధిరోహించాలని అభినందించారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు బక్కన్న, గంగారాం, రాజేందర్, నవీన్, భూపతి, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ బస్టాండ్లో గుర్తు తెలియని వృద్ధుడు మృతి..



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : జిల్లా కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణంలో గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందినట్లు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ సోమవారం తెలిపారు.సుమారు 65 ఏళ్ల వృద్ధుడు ప్రయాణ ప్రాంగణంలో స్పృహ తప్పి పడిపోయి.ఉండగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు.ఎవరికైనా సమాచారం తెలిస్తే పట్టణ సీఐ 8712659511 సమాచారం అందించాలన్నారు.

## ఆర్ఎంపిలకు తక్షణమే శిక్షణ అందించాలి



ప్రజాపక్షం/బైంసా : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు రాత్రింబవళ్ళు వైద్యసేవలు అందిస్తున్న ఆర్.ఎం.పి లకు తక్షణమే శిక్షణ అందించాలని డివిజన్ అధ్యక్షులు మోహన్ ఆశమోల్ల అన్నారు.సోమవారం రోజున బైంసా పట్టణంలో మండల ఆర్ఎంపిల సమావేశం నిర్వహించారు.ఆర్ ఎంపీలు ప్రథమ చికిత్సలు మాత్రమే నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పొందపర్చినట్లు శిక్షణ అందించి ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి సాగర్ అమ్ముల,మండల అధ్యక్షులు అర్జున్,కోశాధికారి తుకారాం.మండల ఆర్.ఎం.పిలు పాల్గొన్నారు.

## చాత్తాధ శ్రీవైష్ణవ కార్యవర్గం ఎన్నిక



ప్రజాపక్షం/లోకేశ్వరం : నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన చత్తధ శ్రీ వైష్ణవ సంఘ భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు అశ్వపురం వేణుమాధవ్,నిర్మల్ జిల్లా అధ్యక్షుడు వక్కులాభరణం మధుసూదన్ నిర్మల్ డివిజన్ అధ్యక్షుడు దాస్యం కృష్ణ స్వామి అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో బైంసా డివిజన్ ను ఏర్పాటు చేస్తూ చాత్తాధ శ్రీ వైష్ణవ బైంసా డివిజన్ అధ్యక్షుడిగా రామానుజ స్వామిని,అలాగే బైంసా డివిజనల్ గౌరవ అధ్యక్షుడిగా పేరంబుదూర్ నరసింహ స్వామిని నియమిస్తూ సన్మాన సత్కారాలు చేయడం జరిగింది.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రజల అర్జీలను ఆయన స్వీకరించారు.ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.ఇప్పటి వరకు శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి,దరఖాస్తుల పరిశీలన చేపట్టి ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ధరణి,రెవెన్యూ,వ్యవసాయం, కొత్త రేషన్ కార్డులు, ఫించన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, భూ సమస్యల వంటి అంశాలపై ఫిర్యాదులు అధికంగా వచ్చాయని సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,డీఆర్ఓ భుజంగ్ రావు,ఆర్డీఓ రత్నాకళ్యాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## సహకార అర్బన్ బ్యాంక్ నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ నూతన పాలకవర్గం చైర్మన్ రాపల్లి లక్ష్మీనారాయణ , వైస్ చైర్మన్ అడ్డగట్ల మురళి డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసిన పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి, TSPTDC మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్ , బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్. కౌన్సిలర్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు పుర ప్రముఖులు

## హోంగార్డ్ దేవరాజ్‌కు ఆత్మీయ వీడ్కోలు



ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డ్ గా గత 41 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న సిరిగిరి దేవరాజ్ ను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి అఖిల్ మహాజన్ పూలమాల వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారు అని శుభాకాంక్షలు తెలియజేస్తు వెల్ఫ్ ఫర్ ఫండ్ నుండి ఆర్థిక సహాయంగా 10,000/రూపాయలు అందచేశారు. ఈ సందర్భంగా ఎస్ పి మాట్లాడారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ విభాగంలో సుదీర్ఘ కాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, పౌర్ణమి,పాల్గొన్నారు.